సోమవారం
డిసెంబర్ 15 2025
DD9 వార్త
తెలుగు దినపత్రిక
2

# బిజెపి బలపర్చిన అభ్యర్థుల ను సర్పంచులుగా ఎన్నుకొండీ

**- ఆదిలాబాద్ ఎం పి జి నగేష్.**

**బజార్ హత్నూర్,డిసెంబర్ 14(డిడి 9వార్త):-** ఆదిలాబాద్ జిల్లాలో బిజెపి బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్లుగా ఎన్నుకొని అభివృద్ధివైపుపయనించాలని ఉమ్మడి ఆదిలాబాద్ ఎంపీ జి నగేష్ ఆదివారం రోజు బజార్ హత్నూర్లో అన్నారు. బజార్ హత్నూర్లో బిజెపి బల పర్చిన అభ్యర్థి సిడం వికాస్ తరపున ప్రచారంచేశారు.సిడం వికాస్ చదువుకున్న యువకుడు సేవ చేయాలని తపన పడే వ్యక్తి అని, బిజెపి అందుకే ఆయనను గెలిపించండి అని కోరుతుంది. ఆయన కు బ్యాలెట్ పత్రంలో కేటాయించిన గుర్తు లేడీస్ పర్సుకు మీ అమూల్య మైన ఓట్లు వేయాలి అని కోరారు.అనంతరం బిజెపి పార్టీకార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఐన పిదప విలేకరులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు వాయిదాలువేస్తూ వచ్చిందని.ఎన్నికలు నిర్వహించని యెడల కేంద్రం నుంచి వచ్చే నిదులు ఆగిపోతేఎట్లా అని హడావిడి చేస్తూ ఎన్నికలకుపోయిం దనిఅన్నారు.తెలంగాణ ప్రభుత్వంవద్ద డబ్బులు లేవని కేంద్రం వద్ద నుంచి నిదులు రాబట్టుకోవడానికే స్థానిక పోరుకు ముందుకు వెళ్లిందని తెలిపారు2004 నుంచి ఆ తర్వాత కూడా తెలంగాణ ప్రభుత్వంపాలన కొనసాగింది. కానీ తెలంగాణ మాత్రం అలాగే ఉండి పోయింది. అభివృద్ధి జరుగలేదన్నారు. కొంతమందికాంగ్రెస్ పెద్దలు వచ్చి ఇది చేస్తాం అది చేస్తాం అనడం విడ్డురంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఏమి చేసిందని విమర్శలు చేశారు. ఒక ఫ్రీ బస్సు తప్ప అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు హామీఇచ్చిన 6 గ్యారంటీ గారంటీలుగానే





మిగిల్చింది. కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వంతెలంగాణకు నిదులు ఇవ్వనిపథకం అంటూ లేదన్నారు. ఉపాధి హామీ ద్వారా ఇందిరమ్మ ఇళ్లలో కేంద్రంఇచ్చేలక్షన్నరడబ్బులున్నవి.ఉచితంగా ఇచ్చే బియ్యం కేంద్రంకు చెందింది.రైతులకు బీమా, విద్యా, వైద్యం, ఆర్థిక సంఘంనిదులు ఇస్తుంది. స్మశాన వాటికలు, రైతు వేదికలు, పొలాలలో రైతులకు పంటలుఆరబోసుకొనేందుకు సీసీ తో కూడిన కల్లాలు, పొలం బాట లో రోడ్లు, పొలాలకు వెళు ్లటకు బాటలు ఇలా కేంద్రం నిధులు ఉండబట్టే అభివృద్ధి జరుగుతుంది. తాను ఎంపీగా, మంత్రిగా, వివిధ పదవులు చేపట్టిన సందర్భంగా జిల్లాకుఅభివృద్ధి చేశాను అన్నారు. బజార్ హత్నూర్లోఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యా పరంగా కళాశాల, ఆదర్శ బడి, ఆశ్రమ శాల, వసతి గృహాలు ఇలా చెప్పుతూ పోతే చాలా ఉన్నవి అన్నారు. ఇక ముందుకూడా బజార్ హత్నూర్ పై ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధికి బాటలు వేస్తాను అన్నారు.ఇన్ని పనులు చేస్తాను అనిచెప్పకుండా ఇంకా అభివృద్ధికినోచుకోనివి మిగిలినవి, సమస్యలు ఉన్న వాటిని చెపితే తాను ప్రస్తుతం ఎంపీనిధులతో బజార్ హత్నూర్నుప్రత్యేక ద్రుష్టితో అభివృద్ధి పరుస్తాను అని ఎంపీ నగేష్హామీ ఇచ్చారు. బజార్ హత్నూర్ సర్పంచ్ గాబిజెపి బలపర్చిన అభ్యర్థి సిడం వికాస్ ను ఓటర్లు ఆశీస్సులుఇచ్చి గెలిపించాలని మరొక్క మారు కోరారు. ఈ సమావేశం లో బిజెపి అభ్యర్థులు సిడం వికాస్, వార్డు సభ్యులు జాడేబలిరాం,కటికే కిషన్,సూది మణికంఠ,విట్టల్, ఇతర వార్డుల సభ్యులు బిజెపి నాయకులు కొత్త శంకర్,నానంరమణ, అలికేగణేష్,చట్లఉత్తమ్,సూదినందినర్సయ్య,పలువురు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా!

**- సర్పంచ్ అభ్యర్థిపాండురంగ్**



**బజార్ హత్నూర్, డిసెంబర్ 14(డిడి9వార్త ):** బజార్ హత్నూర్ సర్పంచ్గా బరిలో దిగిన కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి జల్కె పాండురంగ్ ఆదివారం రోజు విలేకరులతో ఆ పార్టీ కార్యకర్తలతో కల్సి మాట్లాడారు.గత ప్రభుత్వములు అభివృద్ధి పట్ల ఆసక్తి చూపలేదని, 10 సంవత్సరాల అనంతరం పోటీ చేసే అవకాశం నాకు దక్కింది.కనుక బజార్ హత్నూర్ సర్పంచ్గా, ఎంపీటీసీ గా గతంలో తాను తన పరిధిలో చాలా పనులు చేసి చూయించాను.ఇప్పుడు అవకాశం ఇచ్చి ఉంగరం గుర్తుపై ఓటు గెలిపించిన యెడల బజార్ హత్నూర్ ను అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ప్రజా పాలన కొనసాగుతుంది.ప్రజా పాలన ప్రభుత్వం పారదర్శకంగా ఉంటుంది.ప్రజలు ప్రజా పాలనను చూసి తనకు సర్పంచ్గా ఎన్నుకొని అభివృద్ధి చేయుటకు అవకాశం ఇవ్వాలని కోరారు ఆయనతో పలువురు సీనియర్, జూనియర్ కార్యకర్తలు ప్లై కార్డులు, గోడ పత్రాలు ప్రదర్శన చేస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలి అని తెలిపారు.

## ఇవ్వండి అభివృద్ధికి ఓటు





ఇవ్వండి అభివృద్ధి ఓటు. తాను సర్పంచ్ గా ఎన్నికైతేఅభివృద్ధి చేసి చూపిస్తా నుఅని ముందుకు వస్తున్నాడురాథోడ్ అర్జున్. గతం లోనిప్రజా ప్రతినిధులు ఏమి అభివృద్ధి చేయనందున గిరిజాయి గ్రామ పంచాయతీపర్దిలో పరిస్థితులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందని అన్నారు.మౌలిక వసతులు కల్పించటంలో గత పాలకులు శ్రద్ధచూపలేదు. చదువుకున్నయువకున్ని అధికారులను,నాయకులను మెప్పించి మనఊరు అభివృద్ధి చేస్తాను అనిహామీలు ఇస్తున్నారు. ఆయనవెంట పలువురు అనుచరులుతదితరులు ఉన్నారు

# బిజెపి బలపరచిన అభ్యర్థిని గెలిపించండి

**- పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారు**

**(డిడి 9వార్త):-** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి కోసం బిజెపి బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పల్లెల అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే జరుగుతు ందని, ఉపాధి హామీ కింద సీసీ రోడ్లు, శ్మశానవాటిక, ఇంకుడు గుంతల నిర్మాణం, వీధి దీపాలు, మరుగుదొడ్లు, మురికకాలు వలు వంటివాటితో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.ఉచిత బియ్యం, అంగన్వాడీ పోషణ పథకం కింద పౌష్టికాహారం, 5 లక్షల వరకు ఉచిత బీమా కార్యక్రమం , ప్రధాన మంత్రి సడక్ యోజన, సుకన్య పథకం, ఉచిత సిలిండర్ లాంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా సేవ చేస్తుందన్నారు.బజార్ హత్నూర్ కేంద్రంలో కనిపించే అభివృద్ధి 90 శాతం నేను చేపట్టినవేనని ప్రజలు గ్రహించాలని అన్నారునిన్న రాత్రి బజార్ హత్నూర్ లో కొంత మంది పెద్ద మనుషులు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల లాగ ఉచిత ఉత్తుత్తి వాగ్దానాలు ఇచ్చారని, వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా గతంలో ఈ మండలానికి వారు ఏం చేశారో ముందు చెప్పాలని ప్రశ్నించారు.అభివృద్ధికి అడ్డంకి ఈ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఈ రెండు పార్టీలు పంచాయతీల్లో చేసిన పనులు శూన్యం అని ఎద్దేవ చేశారు.బజార్ హత్నూర్ లో గతంలో 30 పడకల ఆసుపత్రిని ఎవరు కట్టనివ్వలేధో, పాఠశాల, కళాశాల నిర్మాణం ఎవరు చేయనియ్యలేదో ప్రజలు ఒక్కసారి గ్రహించాలి, బజార్ హథ్నూర్ గ్రామ అభివృద్ధికి అడ్డంకి ఈ కాంగ్రెస్ నాయకులే.బజార్ హత్నూర్ లో చదువుకున్న యువకుడు సిడా%శీ% వికాస్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నాడు, ఈనెల 17 వ తేదీన జరుగుతున్న ఎన్నికల్లో సీరియల్ నంబర్ 5 పైన గల లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు

# నూతన సిరికొండ సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన ఆడే.గజేందర్

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలందరికీ అందే విధంగా పని చేస్తాను.**

**- ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు అందరికీ అందే విధంగా కృషి చేస్తా.**

**- యువతరం రాజకీయాల్లోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. ఆడే. గజేందర్.**



**సిరికొండ ఆదిలాబాద్ జిల్లా14 డిసెంబర్ (డిడి9 వార్త న్యూస్):** సిరికొండ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ సర్పంచ్ బొడ్డు. దత్తు ఆదివారం కాంగ్రెస్ పార్టీ బోత్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే. గజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ యువకులు రాజకీయాల్లోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వంతో సంబంధాలు పెంచుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు కానీ, రేషన్ కార్డు కానీ, ఇతర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం సిరికొండ నూతన సర్పంచ్ అయినా బొడ్డు దత్తును శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే సిరికొండ మండలం గ్రామ వార్డు సభ్యులందరినీ కూడా ఆయన సన్మానించారు. బొడ్డు దత్తు మాట్లాడుతూ సిరికొండ గ్రామం ఇతర గ్రామాలకు రోల్ మోడల్ గా ఉండే విధంగా అభివృద్ధి చేసుకుందామని, పెద్ద చిన్న తేడా లేకుండా అందరిని సమన్వయం చూసుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, అలాగే ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని సిరికొండ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ సహాయంతో అభివృద్ధి అందరం కలిసి చేసుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్గా గెలిచినా సిరికొండ సర్పంచ్ బొడ్డు.దత్తాత్రి మరియు ఉప సర్పంచ్ తోకల. రాజు.మాజి జడ్పీటీసీ కుంరం.చంద్ర కళ-రఘరామ్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు షేక్.ఇమామ్, సిరికొండ గ్రామ వార్డు సభ్యులు షేక్.ఇమామ్,కన్బె. రామారావు,బియ్యల. రాజేశ్వర్,గొర్బండ్.స ందీప్,షేక్. ఆన్సర్ బీ ముక్రం, మరియు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నాయకులు మాజీ వార్డు సభ్యులు,మాజీ సర్పంచులు, పాల్గొన్నారు.

## ఆడే గజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ జలై జాకు



**బజార్ హత్నూర్, డిసెంబర్ 14(డిడి9వార్త):-** బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచ్ గాఇచ్చోడమేజర్ పంచాయతీ నుంచి గెలిచిన జలై జాకు ఆదివారం రోజు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ని మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా గజేందర్ శాలువాతోసన్మానించిశు



భాకాంక్షలు తెలిపారు.ధర్మపురి, మన్కపూర్ సర్పంచ్ లను కూడా గౌరవించారు. ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కైవసం చేసుకోవడం అభినందనీ యం అన్నారు ఇచ్చోడ మండల కాంగ్రెస్ కమిటీ కి ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు.జలై జాకు తో సత్యవతికోటేష్,మండల అధ్యక్షులుకళ్లెంనారాయణరెడ్డి,మైనార్టీ చైర్మన్ ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ గంగాధర్ సెట్ రషీద్ గంగారాంకమల్సింగ్, వకీల్,మౌలానా, పోతారెడ్డి,సోయం విశ్వనాథ్, మడవి భీమ్రావు,రమేష్ రెడ్డి,ఎండిసద్దాం,తదితరులున్నారు.

# ఓటుపై అవగాహన కల్పించిన పోలీస్ శాఖ







**బజార్ హత్నూర్,డిసెంబర్ 14 (డిడి9వార్త):-** బజార్ హత్నూర్ మండలం లోని పాత బస్టాండ్ వద్ద జనాలు గుమి గూడిన ప్రదేశం ఆదివారం రోజు ఓటర్, ప్రజలతో సమావేశం నిర్వహించి మూడవ విడత పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ఓట్ల ను ఓటు హక్కు ఉన్న వయోజనులు ఎలా వినియోగించుకోవాలనే దానిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు.ప్రజలు ఆరోజు నిదానంగా పోలింగ్ కేంద్రంకు వచ్చి బి ఎల్ ఓ లు ఇచ్చిన ఓటర్ రసీదులు తీసుకొని వచ్చి ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపారు. ఎలాంటి గొడవలకు దిగకుండా శాంతి యుతంగా మసలు కోవాలన్నారు. గుంపులుగా ఉండకూడదు అని పోలింగ్ కేంద్రంకు 100 నుంచి 200 మీటర్ల దూర%శీ%లోఉండాలని, శాంతిభద్రతలతోఉండి ఓటర్లను వారి హక్కులు వినియోగించుకొనునట్లు చూడాలని తెలిపారు. ఎవరు అయిన ఒకరికి మరొకరు ఓట్లు వేస్తే అది దొంగ ఓటు అవుతుంది. గొడవలు చేసిన కేసులు నమోదు చేయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. డబ్బులు, మద్యం పంచిన కేసులు%శీ%తవి. టపాసులు పేల్చడం, పెద్ద పెద్ద సౌండ్లతో శబ్దంలు చేయరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ సీఐ గురుస్వామి,బజార్ హత్నూర్ ఎస్ఐ సంజయ్ కుమార్,పలువురు పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తుగ్లక్ పాలన జీహెచ్ఎంసీ పరిధిలో డివిజన్ల విభజనపై తలసాని మండిపాటు


**హైదరాబాద్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తుగ్లక్ ను తలపించేలా ఉందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం ఎమ్మెల్యే తలసాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన నాయకులు మాట్లాడుతూ నూతన డివిజన్ల ఏర్పాటు, డివిజన్ల విభజన అంతా గందరగోళంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో తుగ్లక్ ప్రభుత్వం హరిబరిగా ఓఆర్ఆర్ లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లను జీహెచ్ఎంసీ లో విలీనం చేసి 150 ఉన్న డివిజన్ లను 300కు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా ఆఫీసులలో కూర్చొని గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, కాలనీలు, బస్తీ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డివిజన్ ఏర్పాటు,



విభజన చేశారని ధ్వజమెత్తారు. అభ్యంతరాలు తెలియజేయడానికి స్వల్ప సమయం ఇవ్వడం సరికాదని అన్నారు. కనీసం నెల రోజుల గడువు పెట్టి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల అభిప్రాయాలను తీసుకొని వారి సూచనల మేరకు డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నూతన డివిజన్ ల పేర్లను కూడా ఇష్టమొచ్చినట్లు కాకుండా స్థానిక ప్రజల విశ్వాసాన్ని పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలకు అనుగుణంగా మార్పులు చేయాలని, లేని పక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ, వాటర్ లైన్ల ఏర్పాటు, పార్క్‌ల అభివృద్ధి, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొలన్ లక్ష్మీ, కుర్మ హేమలత, టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్, ఆకుల రూప, మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు పాల్గొన్నారు.

# పుస్తక మహోత్సవ ప్రాంగణానికి అందెశ్రీ పేరు


**హైదరాబాద్ :** ఎన్టీఆర్ స్టేడియం వేదికగా హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనను ఈ నెల 19న సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదగా ప్రారంభమవ ుతుందని బుక్ ఫెయిర్ సొసైటీ అధ్యక్షుడు కవి యాకూబ్ తెలిపారు. 300కుపైగా స్టాళ్లతో డిసెంబరు 29 దాకా రోజూ మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని చెప్పా రు. 38వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన



ప్రాంగణానికి లోకకవి అందెశ్రీ పేరు పెట్టామని ప్రకటించారు. సొసైటీ శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో యాకూబ్ మాట్లాడారు. ప్రధాన వేదికకు అనిశెట్టి రజిత పేరు, పుస్తకావిష్కరణ వేదికకు కొంపెల్లి వెంకట్రెడ్, రచయితల స్టాళ్లకు సాహిత్య విమర్శకుడు ఆచార్య ఎస్వీ రామారావు, మీడియా స్టాళ్లకు జర్నలిస్టు స్వేచ్ఛా వొటార్కర్ పేర్లు పెడుతున్నట్లు వివరించారు. ఈ ఏడాది నుంచి పరిమిత సంఖ్యలోనే రిమైండర్(సెకండ్ హ్యాండ్) అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. కాగా, రచయితల స్టాల్ ధర రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచడంపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వస్తున్నాయి. ప్రవేశ రుసుంను రూ.10 నుంచి 20కు పెంచాలని మొదట నిర్ణయించగా.. తీవ్ర అభ్యంతరాలతో వెనక్కి తగ్గినట్లు సమాచారం.

# నేను బీఆర్ఎస్ వీడటానికి హరీశ్‌రావు కారణం కాదు

**హైదరాబాద్ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మండిపడ్డారు. జగ్గారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో నుంచి బయటకు రావడానికి హరీశ్‌రావు కారణమని చేసిన ఆరోపణ లను ఖండించారు. కవిత చేసిన ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేశారు. తాను హరీశ్‌రావుపై కోపంతో కాంగ్రెస్‌లోకి రాలేదని తెలిపారు. తాను బీఆర్ఎస్ వీడటానికి హరీశ్‌రావు కారణం కాదని పేర్కొన్నారు. కేసీఆర్ కుమార్తె స్టేట్‌మెంట్ రాంగ్ అని అన్నారు. కేసీఆర్ కూతురు కాబట్టే కవిత లీడర్ అయ్యారు.. అందుకే ఆమెను కేసీఆర్ కు మార్తె అంటున్నా అని వివరిం చారు. తాను కాంగ్రెస్‌లోకి రావడానికి వైఎస్ఆర్ కారణమని జగ్గారెడ్డి తెలిపారు. తన పనితీరు నచ్చి కాంగ్రెస్‌లోకి రావాలని వైఎస్ఆర్ పిలిచారని చెప్పారు. తన మీద సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కవిత తనపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నేను కొంత డిస్టబ్ అయ్యానని జగ్గారెడ్డి తెలిపారు. అందుకే ఎవరి ఫొటోలు వద్దు.. నా



రాజకీయ భవిష్యత్ బాగుండాలని పార్టీ మారాను. మొదటి నుంచి నాకు.. హరీష్ రావుకి ఎలాంటి శత్రుత్వం లేదు. ఆయన రాజకీయాలు వేరు.. నా రాజకీయ వేరు అని అన్నారు. నా పార్టీ మార్పుపై కవిత తప్పువు స్టేట్‌మెంట్స్ ఇస్తుందని ఫైర్ అయ్యారు. ఇకపై కవిత అభిమాన సంఘాలు నాకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో పెట్టడం ఆపేయాలి.. చిల్లర ట్రిక్స్ చేయొద్దు అని హెచ్చరించారు. కేసీఆర్ లేకుంటే అసలు కవిత లేదు. ఎప్పటికైనా ఆమె కేసీఆర్ కూతురుగానే గుర్తింపు ఉంటుంది. మీ కుటుంబ విషయాల్లో నన్ను లాగొద్దు. కవిత తన కుటుంబ సమస్యలు, పార్టీ అంతర్గత విభేదాల్లో హరీష్ రావును ఇరికించే ప్రయత్నం చేస్తుంది. నేను కాంగ్రెస్ లో చేరడానికి ముఖ్య కారణం వైఎస్సాఆర్.రాహుల్ గాంధీ ఫొటో ఒక్కటే పెట్టాలని చెప్పానని పేర్కొన్నారు. అన్నీ ఇప్పుడే చెప్పను.. సమయం వచ్చినప్పుడు చెప్తానని అన్నారు. ఎవరి వల్ల డిస్టబ్ అయ్యాననేది మే నెలలో చెబుతానని ప్రకటించారు. నేను డిసైడ్ అయ్యాక వెనక్కి రాను, ముందుకెళ్తా అని స్పష్టం చేశారు. ప్రచార కమిటీ చైర్మన్ పదవిపై కూడా ఆసక్తి లేదని స్పష్టం చేశారు.

# తెలంగాణలో భారీ అగ్ని ప్రమాదం



**వికారాబాద్ జిల్లా, డిసెంబరు14 :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రంలోని ఓ ఫర్టీలైజర్ షాప్‌లో (ఆదివారం) భారీ అగ్నిప్రమాదం (జరిగింది. అగ్నిప్రమాదం ధాటికి మంటలు ఎగసిప డున్నాయి. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. నీటితో మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు స్థానికులు. ఈక్రమంలో అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు పోలీసులు కూడా సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటన విషయాన్ని ఫర్టీలైజర్ షాప్ నిర్వాహకులకు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అయితే, ఈ ఘటన జరగడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. షార్ట్ సర్క్యూట్‌తోనే అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎస్పీ బాలు విగ్రహం వివాదం సంచలన వ్యాఖ్యలు చేసిన కవిత

**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని రవీంద్ర భారతి ప్రాంగణంలో ఏర్పాటు చేయదలచిన ప్రముఖ గాయకుడు ఎస్పీ బాల సుబ్రమణ్యం విగ్రహంపై వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయినా తెలంగాణ వాదులు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని ఊపేసిన, ప్రతిఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన.. "జయ జయహే తెలంగాణ.." గీతం పాడమంటే బాలసుబ్రహ్మణ్యం నిరాకరించారని చెప్పారు. అందుకే ఆయన విగ్రహం రవీంద్ర భారతి వంటి తెలంగాణ సాంస్కృతిక వేదిక వద్ద పెట్టడాన్ని తెలంగాణ వాదులంతా వ్యతిరేకిస్తున్నారని కవిత అన్నారు. కవిత వ్యాఖ్యలతో తెలంగాణ వాదులు చేస్తున్న వాదనకు బలం చేకూరినట్లు అయింది. వేరే స్థలం చూసుకోండి. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేయనున్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం విషయంలో తాను తెలంగాణ వాదులకే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఏస్పీ బాలు విగ్రహం రవీంద్ర భారతి వద్ద పెట్టవద్దని.. దాని కోసం ఇంకేదైనా స్థలం చూసుకోవడం మంచిదని నిర్వాహకులకు కవిత సూచించారు. అంతేకాకుండా రవీంద్ర భారతిలో కేవలం తెలంగాణ కళాకారుల విగ్రహాలు మాత్రమే పెట్టాలని



తేల్చిచెప్పారు. మరోవైపు, డిసెంబర్ 15న ఉదయం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు.. ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ అచ్యుత రామరాజు, కార్యదర్శి బీఎస్ కృష్ణమూర్తి ఇటీవల చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఏస్పీ బాలు విగ్రహం రవీంద్ర భారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. వారి విగ్రహాలు పెట్టండి. ఎస్పీ బాలు విగ్రహాన్ని తెలంగాణలో పెట్టాల్సిన అవసరం లేదని తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ఎందరో ప్రముఖులు ఉన్నారన్నారు. ముందుగా వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జానపద సినిమాలతో ప్రసిద్ధి చెందిన కత్తి కాంతారావు, ముచ్చర్ల సత్యనారాయణ, వరంగల్ శంకర్, సారంగపాణి, గద్దర్ లాంటి వారి విగ్రహాలు పెట్టాలన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, పైడి జయరాజ్ లాంటి తెలంగాణ ప్రముఖుల విగ్రహాలు పెడితే మంచిదని చెప్పారు.

# మెదక్ జిల్లాలో కాంగ్రెస్ బీజేపీ వర్గాల మధ్య ఘర్షణ



**మెదక్ జిల్లా :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా మెదక్ జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండలం కోనాయిపల్లె గ్రామంలో ఈ ఘటన జరిగింది. పోలింగ్ కేంద్రం దగ్గర ఎన్నికల ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీ వర్గాల కార్యకర్తల మధ్య మొదట వాగ్వాదం జరిగింది. ఈ చిన్నపాటి గొడవ కాస్తా పెద్దదై, చివరికి ఘర్షణకు దారి తీసింది. ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఘర్షణ పడుతున్న వర్గాలను చెదరగొట్టారు. దీంతో పరిస్థితి అదుపులోకి వచ్చి, గొడవ సద్దుమణిగింది. ఎన్నికల వేళ ఈ ఘర్షణతో కోనాయిపల్లెలో కొంత ఉద్రిక్తత చోటుచేసుకుంది.

# వారిని గెలిపిస్తే మెడలు పట్టి బయటకు గెంటేస్తా

**మహబూబ్‌నగర్ జిల్లా :** రష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో విజయం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు బరితెగిస్తున్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడమే కాకుండా బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే పలువురు అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వార్నింగ్‌లు ఇవ్వగా.. తాజాగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కూడా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేయొద్దని ప్రజలను బహిరంగంగా హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల పరిధిలో జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. నేను చెప్పినోళ్లను కాకుండా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే వారిని నా క్యాంప్ ఆఫీసులోకి రాకుండా మెడ పట్టి గెంటేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ తరఫున ఒక్క వార్డు మెంబర్ గెలిచినా కూడా అభివృద్ధి పనుల కోసం నా దగ్గరికే రావాలని.. అప్పుడు వారిని తన క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు మెడపట్టి గెంటేస్తానని హెచ్చరించారు. మీ గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా చేయనని వార్నింగ్ ఇచ్చారు. మేఘా రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి.

# రౌడీ షీటర్ దారుణ హత్య


**హైదరాబాద్, డిసెంబర్ 14:** పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. షాహీన్ నగర్‌లో 32 ఏళ్ల రౌడీ షీటర్ అమీర్‌ను ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి.. కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో అమీర్ అక్కడికక్కడే కుప్పకూలి పోయి. మరణించాడు. అనంతరం దుండగుడు అక్కడి నుంచి పరారైయ్యాడు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. అమీర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి



తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గతంలో ముబారక్ షికారీ అనే వ్యక్తి హత్య కేసులో రౌడీ షీటర్ అమీర్ ప్రమేయం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహం వద్ద లభించిన కత్తిని పహాడీ షరీఫ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్య జరిగిన ప్రాంతంలోని సీసీ టీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. పాత హత్యల కారణంగానే.. ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఈ హత్యపై సమాచారం అందుకున్న అమీర్ కుటుంబ సభ్యులు ఉస్మానియా ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ వ్యవహారం కలకలం సృష్టించింది. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా నగరంలోకి డ్రగ్స్ సరఫరా పెరిగే అవకాశం ఉందని పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి, పెద్ద మొత్తంలో సింథటిక్ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. మాసబ్ ట్యాంక్‌లో బెంగుళూరు వాసి అరెస్ట్‌విశ్వసనీయ సమాచారం మేరకు, హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ మరియు మాసబ్ ట్యాంక్ పోలీసులు సంయుక్తంగా ఒక ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో బెంగళూరుకు చెందిన అజీజ్ అహ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇతని వద్దనుంచి పెద్ద మొత్తంలో మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌లో 11 గ్రాముల , 35 గ్రాముల కొకైన్, 5 గ్రాముల %వా+% కుష్ మరియు 15 ఎక్టసీ పిల్స్ ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో వీటి మొత్తం విలువ సుమారు ?12 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ డ్రగ్స్‌ను ఇతర నగరాల నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మరికొందరి అరెస్ట్..



నెట్‌వర్క్‌పై నిఘాఅజీజ్ అహ్మద్‌ను విచారించగా, ఈ డ్రగ్స్ దందాకు సంబంధించిన మరికొంత సమాచారం పోలీసులకు అందింది. అతను ఇచ్చిన వివరాల ఆధారంగా, డ్రగ్స్ సరఫరా చేస్తున్న మరో ఇద్దరిని కూడా పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఈ డ్రగ్స్ నెట్‌వర్క్ మూలాలను ఛేదించే దిశగా పోలీసులు తమ దర్యాప్తును ముమ్మరం చేశారు. న్యూ ఇయర్‌కు ప్రత్యేక తనిఖీలుప్రతి సంవత్సరం న్యూ ఇయర్ సందర్భంగా జరిగే పార్టీలలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుండటంతో, నార్కోటిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నగరంలోని అన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా ఇతర నగరాల నుంచి వచ్చే మార్గాలలో కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే తమకు తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు.

## జగన్ హయాంలో ఏపీ అభివృద్ధి అస్తవ్యస్తంగా మారింది



**అనంతపురం, డిసెంబరు14 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఏపీ అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. (ఆదివారం) రాప్తాడు నియోజకవర్గ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని కక్కలపల్లి గ్రామ చెరువుకి జలహారతి ఇచ్చారు పరిటాల సునీత. గ్రామస్తులతో కలిసి చెరువు వద్ద బోనాలతో పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పరిటాల సునీత.ఏపీ వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతోందని తెలిపారు. చెరువులు జలకళను సంతరించుకోవడంతో గ్రామస్తులు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు పాలనతోనే గ్రామాలు సస్యశ్యామలం అవుతున్నాయని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతోందని పరిటాల సునీత పేర్కొన్నారు.


## రసకందాయంలో నెల్లూరు రాజకీయాలు





**అమరావతి :** నెల్లూరు రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 54 మంది కార్పొరేటర్లు ఉండగా అందరూ వైసీపీ కి చెందిన వారే ఉండడం గమన్హారం.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు అనేక మంది తమ పదవులకు రాజీనామా చేసి కూటమి పార్టీల్లో చేరారు. అందులో భాగంగా నెల్లూరు నగర పాలక పరిధిలో ఉన్న 54 మందిలో 42 మంది వైసీపీ సభ్యులు టీడీపీలో చేరారు.అప్పటి నుంచి మేయర్ పదవిని దక్కించుకోవడం కోసం ఎదురుచూస్తున్న సభ్యులకు అవిశ్వాస సమయం రావడంతో కూటమి ఎమ్మెల్యేలు, స్థానిక మంత్రి వేగంగా రాజకీయ పావులు కదల్చటం మొదలు పెట్టారు. వైసీపీకి సంఖ్యబలం లేకపోవటంతో ప్రస్తుతమున్న మేయర్ పొట్లూరు స్రవంతి తన పదవికి రాజీనామా చేశారు.ఈనెల 18న అవిశ్వాస తీర్మానానికి ముందుగానే ఆమె మేయర్ పదవికి శనివారం రాజీనామా చేశారు. ఆదివారం ఉదయం స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు రాజీనామా పత్రాన్ని అందజేస్తానని ప్రకటంచారు. అయితే ఆదివారం కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు వాట్సాప్‌లో పంపారు. ఆమె రాజీనామా ఆమోదంపై నెల్లూరు ఉత్కంఠ నెలకొంది.

## భక్తులకు అలర్ట్ సుప్రభాత సేవ రద్దు



**ఏలూరు జిల్లా , డిసెంబరు14 :** ద్వారకా తిరుమల చిన్నవెంకన్న ఆలయ పాలక మండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 16వ తేదీ నుంచి వచ్చేనెల 14వ తేదీ వరకు ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ స్థానంలో తిరుప్పావై సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపింది.ఈనెల 29వ తేదీన స్వామివారి పాదుకా మండపం నుంచి శేషాచలం కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ జరుగుతుందని వెల్లడించింది. ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని వివరించింది. ఈనెల 30వ తేదీన నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు ఆలయంలో అధ్యయనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఆ సమయంలో ఆలయంలో స్వామి వారికి సాయంకాలం రోజు జరిగే ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయ పాలక మండలి ప్రకటించింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించింది.

## అంబటి రాంబాబు అలా మాట్లాడొద్దు పెమ్మసాని ఫైర్



**గుంటూరు జిల్లా, డిసెంబరు14 :** వైసీపీ నేత అంబటి రాంబాబుపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు డమ్మీలు అనటం అంబటికి మంచి పద్ధతి కాదని హితవు పలికారు. జగన్ అదేశాలతో వైసీపీ నాయకులు ఇలా మాట్లాడుతున్నారని.. అంబటి రాంబాబు పరిస్థితి తాను అర్థం చేసుకోగలనని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతల కామెంట్స్‌పై తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. (ఆదివారం) గుంటూరు జిల్లాలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణపై అంబటి రాంబాబు లాగా నేను మాట్లాడాలేనని అన్నారు. రెండేళ్లలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చెస్తామని స్పష్టం చేశారు. రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి తొలగింపుపై ఏజెన్సీలతో తాము మాట్లాడుతున్నామని తెలిపారు. రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి తొలగింపు క్లిష్టమైన ప్రకియ అని చెప్పుకొచ్చారు. ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు అయ్యేలోపు మిగిలిన రైల్వే బ్రిడ్జి తొలగిస్తామని పేర్కొన్నారు. శంకర్ విలాస్ సెంటర్ నిర్మాణంలో నష్టపోయిన వారికి పరిహారం చెల్లిస్తున్నామని పెమ్మసాని చంద్రశేఖర్ భరోసా కల్పించారు.

## పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టుపై జగన్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి

**విజయవాడ, డిసెంబరు14 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ కోసం వేలం పాట పెట్టి దాడులు, హత్యలు చేయించిన దుర్మార్గులు పిన్నెల్లి సోదరులని ధ్వజమెత్తారు. వారిని నడిపించిన రాక్షసుడు జగన్ రెడ్డి.. ఇలా రాక్షసులు అంతా కలిసి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చారని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పిన్నెల్లి సోదరులను అరెస్టు చేస్తే... ఇది తప్పు, అన్యాయం అని జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇవాళ(ఆదివారం) విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాటాడారు బుద్దా వెంకన్న.పిన్నెల్లి బ్రదర్స్‌ను పరామర్శించాలా. ఏపీలో టీడీపీ మద్దతు దారులను చంపేయాలని లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తులు పిన్నెల్లి బ్రదర్స్ అని మండిపడ్డారు. ఒక కులాన్ని టార్గెట్ చేసుకుని అసభ్యంగా మాట్లాడిన చరిత్ర వైసీపీదని ఆక్షేపించారు. పవన్ కల్యాణ్ సామాజికవర్గంపైనా దుర్మార్గాలకు తెగబడ్డారని ఆరోపించారు. తమ మీద దాడులు చేసిన ఘటనలకు సంబంధించిన వీడియోలు ఉన్నాయని గుర్తుచేశారు. జై వైసీపీ అనలేదని పీక కోసి చంపేశారని ఫైర్ అయ్యారు. చనిపోవడానికి సిద్ధమైన చంద్రయ్య... జై టీడీపీ అని ప్రాణాలు విడిచారని గుర్తుచేశారు. అది తమ బడుగు, బలహీన వర్గాలకు టీడీపీ మీద ఉన్న కమిట్‌మెంట్ అని చెప్పుకొచ్చారు. పిన్నెల్లి బ్రదర్స్ దుర్మార్గాలను కట్టడి చేయాలని పోలీసులు అరెస్టు చేస్తే... కొవ్వొత్తుల ప్రదర్శన ఎందుకు..?. జగన్ అని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీ నేతలకు జగన్ ఆదేశాలు ఇస్తారని.. జైలుకు వెళ్లి పిన్నెల్లి బ్రదర్స్‌ను పరామర్శించాలంట ఎందుకు..? అని నిలదీశారు



బుద్దా వెంకన్న.జగన్ ... నైజం ఏమిటో అర్థం చేసుకోవాలి. పిన్నెల్లి బ్రదర్స్‌ను వెనుకేసుకు వస్తున్న జగన్ ... నైజం ఏమిటో ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇద్దరు వ్యక్తులను అత్యంత కిరాతకంగా చంపిన వారిని అరెస్టు చేస్తే.. దుర్మార్గులకు జగన్ సంఘీభావం ప్రకటించారు. ఏపీలో జగన్ నాయకత్వాన్ని బలపరచడం అంటే.. ఈ రాష్ట్రాన్ని నాశనం చేసినట్లే. బిర్యానీ ప్యాకెట్లు, డబ్బులకు ప్రజలు లొంగిపోయి.. మీ పిల్లల భవిష్యత్‌ను నాశనం చేయొద్దని కోరుతున్నాను. వైసీపీ నేతల సమావేశాలు, యాత్రలకు కూడా డబ్బులు ఇస్తున్నారని వెళ్లకండి. ఇప్పుడిప్పుడే ఈ రాష్ట్రం గాడిలో పడుతుంది.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో ఏపీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈ రాష్ట్రం బాగు కోసం నిత్యం కృషి చేస్తున్నారు. రుషులు యాగం చేస్తుంటే.. రాక్షసులు నాశనం చేసినట్లుగా, చంద్రబాబు రాష్ట్రాన్ని బాగుచేస్తుంటే.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేయాలని అడ్డంకులు కలిగిస్తున్నారు. జగన్ ప్రెస్‌మీట్‌లు చూడండి.. నా ప్రెస్‌మీట్‌లు చూడండి.. మాట్లాడే తీరు, చేసిన వ్యాఖ్యలు పరిశీలించండి. జగన్‌కు మతి భ్రమించింది.. అసలు మాజీ సీఎంగా ఏం మాట్లాడుతున్నారో కూడా ఆయనకు పట్టడం లేదు. మాచర్లలో పిన్నెల్లి బ్రదర్స్ లేకపోతే.. అక్కడి ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చినట్లే' అని వ్యాఖ్యానించారు బుద్దా వెంకన్న.రౌడీలకు సంఘీభావం తెలుపుతున్నావా జగన్..?'పల్నాడు జిల్లాలో పిన్నెల్లి బ్రదర్స్‌తో ఎవరికీ మనశాంతి లేదు.. అలాంటి రౌడీలకు సంఘీభావం తెలుపుతున్నావా జగన్..?. మీ అరాచకాలు భరించలేక వైసీపీకి 11 సీట్లు ఇచ్చారు.. ఈసారి 1 సీటే మీకు దిక్కు. మా జిల్లాలో కొడాలి నాని, పేర్ని నానీలు ఏదేదో మాట్లాడుతున్నారు. ఒకరికి గుండె కాయ లేదు.. మరొకరికి ఊపిరితిత్తులు దెబ్బ తిన్నాయి. ఇలాంటి వారు జగన్ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారు. వీరు ఆరు నెలలకు కోలుకుని.. జగన్ పక్కన చేరే లోపు జగన్ పరిస్థితి ఏమిటో ఆలోచన చేయండి. మళ్లీ జగన్ సీఎం కావడం కల. ఇప్పుడు ఉన్నది ప్రజా క్షేమం కోరే కూటమి ప్రభుత్వం... మీ పగటి కలలు మానండి. ఇప్పుడు బయటకు వచ్చి మంగమ్మ శపథాలు చేస్తే మీ మాటలు ఎవరూ విశ్వసించరు. ఏపీలో జగన్ పాలన పోయిన తర్వాత ప్రజలు దీపావళి చేసుకున్నారు. ఇప్పుడు జగన్ రెడ్డికి 11 పోయి 1 సీటు మిగలడం ఖాయం. పిన్నెల్లి వంటి రౌడీ షీటర్లు, దుర్మార్గులను ప్రజలు తరిమి కొట్టాలి. అటువంటి వారిని కాపాడుతున్న జగన్‌ను, ని అడ్రస్ లేకుండా చేయాలి' అని హెచ్చరించారు బుద్దా వెంకన్న.

## ఢిల్లీ బయలుదేరనున్న మంత్రి లోకేశ్


**అమరావతి, డిసెంబర్ 14:** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటన ఖరారైంది. సోమవారం అంటే.. డిసెంబర్ 15వ తేదీన ఆయన ఢిల్లీలో పర్యటించనున్నారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి నారా లోకేశ్ వేర్వేరుగా సమావేశం కానున్నారు. ఏపీకి చెందిన పలు సమస్యలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రుల దృష్టికి లోకేశ్ తీసుకెళ్లనున్నారు. అలాగే కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను సైతం లోకేశ్ కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం విజయవాడ నుంచి ఢిల్లీకి మంత్రి లోకేశ్ చేరుకోనున్నారు. కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం మంత్రి నారా లోకేశ్.. న్యూఢిల్లీ నుంచి నేరుగా విశాఖపట్నం చేరుకోనున్నారు. మంగళవారం విశాఖపట్నంలో జరిగే పలు కార్యక్రమాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొనున్నారు.మరోవైపు



ఏపీ సీఎం చంద్రబాబు సైతం డిసెంబర్ 19వ తేదీన న్యూఢిల్లీలో పర్యటించనున్నారు. అందుకోసం డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం విజయవాడ విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకుంటారు. ఆ రాత్రి పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు సమాచారం. అలాగే ఆ మరునాడు సైతం పలువురు కేంద్ర మంత్రులను కలిసి.. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, పథకాలు అమలు కోసం ఆర్థిక సాయం తదితర అంశాలను వారి దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకు వెళ్తారని తెలుస్తోంది. అదీకాక డిసెంబర్ 19వ తేదీ పార్లమెంట్ శీతకాల సమావేశం ఆఖరి రోజు. దీంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## జగన్ హయాంలో నాపై కేసులు పెట్టారు

**విజయనగరం, డిసెంబరు14 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో జరిగిన అవినీతి ప్రపంచంలో ఎక్కడా జరగలేదని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన అవినీతి రాబోయే రోజుల్లో ఎక్కడ జరగదని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో విధ్వంస పాలన జరిగిందని ధ్వజమెత్తారు. ఏపీకి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు అశోక్ గజపతిరాజు. ఆదివారం) విజయనగరం జిల్లాలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోవా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన అశోక్ గజపతిరాజుని క్షత్రియ పరిషత్ ఈరోజు సత్కరించింది. అనంతరం మీడియాతో అశోక్ గజపతిరాజు మాట్లాడారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో తనను



కూడా అరెస్టు చేస్తారని చాలామంది అన్నారని.. అయితే తానేమీ భయపడి పారిపోలేదని పేర్కొన్నారు.విశాఖపట్నంలో ఎనిమిది వందల ఎకరాల భూమిని తాను ఆక్రమించానని జగన్ హయాంలో తన మీద ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. కోర్టులో కేసులు కూడా వేశారని ప్రస్తావించారు. అయితే ఒక్క ఆధారాన్ని కూడా వైసీపీ నేతలు కోర్టుకు అందించలేకపోయారని గుర్తుచేశారు. ప్రజాధనాన్ని దొంగతనం చేసి,16 నెలలు జైల్లో ఉండి, బైయిల్‌పై వచ్చిన వ్యక్తిని ఏపీకి ముఖ్యమంత్రిని చేశామని విమర్శించారు. ఐదేళ్లలో ఏపీని అభివృద్ధి చేయలేదని గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ధ్వజమెత్తారు.

## పేదలపై భారం మోపని పన్ను విధానం అవసరం

**అమరావతి, డిసెంబరు14 :** ధనికులు పేదల మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించేందుకు ట్యాక్స్ ది రిచ్ అంశాన్ని ప్రభుత్వాలు ప్రాధాన్యతగా తీసుకోవాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు సూచించారు. యాభై ఏళ్ల క్రితం ఉన్న పన్ను విధానం, నేటి పరిస్థితుల్లో కనిపించడం లేదని చెప్పుకొచ్చారు. కార్పొరేట్ పన్నుల ఆదాయం కంటే వ్యక్తిగత ఆదాయ పన్నులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. (ఆదివారం) అమరావతి వేదికగా మీడియాతో మాట్లాడారు యనమల రామకృష్ణుడు. ప్రత్యక్ష పన్నుల కంటే పరోక్ష పన్నుల ద్వారానే ప్రభుత్వాలకు అధిక ఆదాయం వస్తోందని తెలిపారు. ఈ భారం సామాన్య ప్రజలపై పడుతోందని చెప్పుకొచ్చారు. విజన్%-%2047 లక్ష్యాలను పరిమిత ఆదాయ వనరులతో చేరుకోవడం కష్టసాధ్యమని తెలిపారు. ఆదాయ వనరులు సరిపోని పరిస్థితుల్లో పేదలపై



భారం మోపకుండా పన్ను సంస్కరణలు తప్పనిసరి చేయాలని సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం పెంచేందుకు ట్యాక్స్ ది రిచ్, సంపద పన్ను, కేంద్రం నుంచి గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ పెంచాలని పేర్కొన్నారు. పన్నుల విభజనను 41శాతం నుంచి 50శాతానికి పెంచడంతో ప్రత్యక్ష పన్నుల పెంపు, వారసత్వ పన్ను, కేంద్ర ప్రాయోజిత పథకాల (%జూూ%)లో రాష్ట్రాల వాటాను 60శాతం నుంచి 40శాతానికి తగ్గించవచ్చని వివరించారు. ఈ క్రమంలో ఎస్టేట్ డ్యూటీ అమలు వంటి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని యనమల రామకృష్ణుడు కోరారు

## ఏపీలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి తీపికబురు నియామక పత్రాల అందజేతకు ముహూర్తం ఫిక్స్

**అమరావతి:** ఏపీలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనవారికి డిసెంబర్16వ తేదీ నియామక పత్రాలు అందజేయనుంది. ఈ విషయాన్ని ఏపీ హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లోని పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో హెూం మంత్రి అనిత శనివారం ఈ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. డీఐజీ ఏసుబాబు, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఏర్పాట్లు పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. మరోవైపు డిసెంబర్ 16న జరిగే కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో పాటుగా వారి కుటుంబసభ్యులతో హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.మరోవైపు డిసెంబర్ 22 నుంచే కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి శిక్షణ ప్రారంభించనున్నారు. మొత్తం 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రభుత్వం పరీక్షలు నిర్వహించింది. ధ్రువపత్రాల పరిశీలన



అనంతరం 5,551 మంది ఫిట్ ఫర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ అందుకున్నారు. వీరికి 9 నెలల పాటు రెండు దశలుగా శిక్షణ అందిస్తారు. నాలుగున్నర నెలల పాటు తొలుత ట్రైనింగ్ అందిస్తారు. ఆ తర్వాత వారం రోజుల పాటు సెలవులు ఉంటాయి. ఆ తర్వాత రెండో విడతగా మరో నాలుగున్నర నెలలు ట్రైనింగ్ ఇస్తారు. ఆ తర్వాత వీరికి పోస్టింగులు ఇస్తారు. మరోవైపు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి..శిక్షణా కేంద్రాల్లో పోలీసు విధులకు సంబంధించిన అన్ని రకాల శిక్షణ అందిస్తారు. శారీరక దారుఢ్యంతో పాటుగా, ఆయుధాల వాడకంపైనా అవగాహన కల్పిస్తారు. అలాగేచట్టాలపై అవగాహన కల్పిస్తారు. ప్రజలతో వ్యవహరించే తీరు గురించి వివరిస్తారు. చట్టాలపై అవగాహన కల్పించడం కోసం కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ప్రత్యేక తరగతులను కూడా నిర్వహిస్తారు. 9 నెలల పాటు ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత పాసింగ్ ఔట్ పరేడ్ అనంతరం.. వీరికి పోస్టింగులు అందిస్తారు.

# ఉత్తరప్రదేశ్ బీజేపీ చీఫ్‌గా పంకజ్ చౌదరి ఏకగ్రీవ ఎన్నిక

**లక్నో:** ఉత్తరప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు గా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను లక్నోలోని పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ ఆదివారంనాడు అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుత బీజేపీ అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి స్థానంలో పంకజ్ చౌదరి కొత్త అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.బీజేపీ ఉత్తరప్రదేశ్ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికకావడం సంతోషంగా ఉందని పీయూష్ గోయెల్ తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రిజేష్ పాఠక్, ఇతర నేతల సమక్షంలో పంకజ్ చౌదరి ఎన్నికను గోయెల్ ప్రకటించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పంకజ్ చౌదరి శనివారంనాడు నామినేషన్ వేశారు. ఆయన ఒక్కరే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. అయితే అధికారికంగా ఆదివారంనాడు ఆయన ఎన్నికను ప్రకటిం



చారు.గోరక్‌పూర్‌కు చెందిన పంకజ్ చౌదరి ప్రముఖ కుర్మి సామాజిక వర్గం నేతగా మంచి పేరుంది. ఏడుసార్లు ఎంపీగా ఆయన గెలిచారు. 2022 అసెంబ్లీ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కుర్మి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు సమాజ్‌వాదీ పార్టీకి మద్దతు ఇచ్చారు. కాగా, యూపీ రాష్ట్ర చీఫ్‌గా బీజేపీ నుంచి గతంలో పనిచేసిన ఎంపీ వినయ్ కతియార్, మాజీ మంత్రి ఓం ప్రకాశ్ సింగ్, స్వతంత్ర దేవ్ సింగ్‌లు కుర్మి సామాజిక వర్గానికి చెందినవారే కావడం విశేషం. 2027లో ఉత్తప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కుర్మి నేత పంకజ్ చౌదరిని పార్టీ చీఫ్‌గా బీజేపీ ఎన్నికోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్



**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీ కీలక నియామకం చేపట్టింది. బిహార్ మంత్రి నితిన్ నబిన్ ను బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించింది. తక్షణం ఈ నియామకం అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. ఈమేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఆదివారంనాడు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. నితిన్ నబిన్ నియామకాన్ని పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదించినట్టు ఆయన తెలిపారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా జేపీ నడ్డా 2020 జనవరిలో బాధ్యతలు చేపట్టారు. ఆయన తన పదవీకాలం పూర్తిచేశారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికలతో సహా పలు కీలక ఎన్నికల సందర్భాలను పురస్కరించుకుని ఆయన పదవీకాలాన్ని పార్టీ పొడిగిస్తూ వచ్చింది. ఈ క్రమంలో సంస్థాగత పునర్వవస్థీకరణను పార్టీ చేపట్టింది.నితిన్ నబిన్ ఎవరు?నితిన్ నబిన్ బీహార్‌కు చెందిన బీజేపీ నేత. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన కీలక నేతగా పేరు తెచ్చుకున్నారు. పాట్నాలో ఆయన జన్మించారు. బీజేపీ వెటరన్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత నబిన్ కిషోర్ ప్రసాద్ సిన్హా కుమారుడే నితిన్ నబిన్. తన తండ్రి మరణాంతరం ఆయన క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చారు. ప్రస్తుతం ఆయన నితీష్ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నారు. నితిన్ నబిన్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలిసారి పాట్నా వెస్ట్ నుంచి గెలిచారు. ఆ తర్వాత బంకీపూర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు 2010, 2015, 2020, 2025లో నెగ్గారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బంకీపూర్ నుంచి తమ సమీప ప్రత్యర్థిపై 51 వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

# ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ ఓట్ చోర్ గద్దీ ఛోడ్ మహా ధర్నా

**ఢిల్లీ డిసెంబర్ 14:** ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' మహా ధర్నా ప్రారంభమైంది. ఎన్నికల్లో ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలు, ఈసీ-బీజేపీ కుమ్మక్కు ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని చారిత్రక రామ్‌లీలా మైదానంలో (ఆదివారం సాయంత్రం) ఈ భారీ మహా ధర్నా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' నినాదంతో జరిగిన ర్యాలీలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తదితర జాతీయ నేతలు ఈ మహాధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, జిల్లా నేతలు, వేలాది కార్యకర్తలు హాజరయ్యారు.తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్



కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు పాల్గొన్నారు. ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు కూడా ఈ ధర్నాలో పాలు పంచుకుంటున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సంఘం (ఈసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితాల్లో బోగస్ ఓట్లు జోడించడం, ప్రతిపక్షాలకు మద్దతిచ్చే ఓటర్లను తొలగిం చడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దీనికి మద్దతుగా దేశవ్యాప్తంగా 5.5 కోట్లకు పైగా సంతకాలు సేకరించినట్టు పార్టీ తెలిపింది. ఈ మహా ధర్నా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు చేపట్టిన పోరాటమని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ర్యాలీలో భారీ జన సమూహాన్ని పాల్గొనేలా చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని ప్రదర్శించింది. ఈ ధర్నా ద్వారా ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతాన్ని కోరుతూ కాంగ్రెస్ గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించుకుంది.

# మరోసారి నోరు జారిన మంత్రి

**భోపాల్:** ఒక మంత్రి మరోసారి నోరుజారారు. ప్రభుత్వ పథకం లబ్ధిపొందే మహిళలు సీఎం బహిరంగ సభలకు రావాలని డిమాండ్ చేశారు. లేకపోతే వారు పొందే లబ్ధిని ఆపేస్తామని హెచ్చరించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్ర మంత్రి, రత్లాం జిల్లా ఇన్‌చార్జ్ విజయ్ షా వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. రత్లాంలో జరిగిన జిల్లా అభివృద్ధి సలహా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో లాడ్లీ బెహ్నా లబ్ధిదారుల సంఖ్య గురించి మహిళా, శిశు అభివృద్ధి శాఖ



అధికారులను మంత్రి విజయ్ షా అడిగారు. రత్లాం జిల్లాలో సుమారు 2.5 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని అధికారులు ఆయనకు చెప్పారు.కాగా, మంత్రి విజయ్ షా దీనిపై స్పందించారు. ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున 2.5 లక్షల మంది లబ్ధిదారుల్లో కనీసం 50,000 మంది మహిళలు గౌరవం చూపించడానికి ముందుకు రావాలని అన్నారు. 'ప్రభుత్వం నెలకు రూ. 1,500 చొప్పున కోట్ల రూపాయలు ఇస్తోంది. కాబట్టి కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి ధన్యవాదాలు చెప్పడం తప్పనిసరి. మేం ఆహారాన్ని ఏర్పాటు చేస్తాం. సభలకు రాని మహిళలకు ఏమి జరుగుతుందో చూద్దాం' అని హెచ్చరించారు. 'ఎవరికైనా ఆధార్ లింక్ చేయకపోతే, వారి దరఖాస్తు నిలిచిపోతుంది. అంటే అది స్వయంచాలకంగా ఆగిపోతుంది. అప్పుడు అందరూ వస్తారు' అని ఆయన అన్నారు.

# మెక్సికో 50 శాతం టారీఫ్‌లు తగిన చర్యలు తీసుకుంటామన్న భారత్


**ఢిల్లీ డిసెంబర్ 14:** అమెరికా బాటలోనే మెక్సికో కూడా భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం టారీఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. ఆటో పార్ట్స్, లైటర్ కార్స్, బొమ్మలు, బట్టలు, టెక్స్ టైల్స్, ప్లాస్టిక్స్, ఫర్నిచర్, ఫుట్‌వేర్, స్టీల్, హౌస్‌హోల్డ్ అప్లయిన్సెస్, లెథర్ గూడ్స్, అల్యూమినియం, పేపర్, గ్లాస్, సోప్స్, కార్డ్‌బోర్డ్, మోటార్ సైకిల్స్, పర్‌ఫ్యూమ్స్, కాస్మెటిక్స్‌తో పాటు మరికొన్ని వస్తువులపై మెక్సికో ప్రభుత్వం 50 శాతం టారీఫ్ విధించింది. మెక్సికో తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా భారత ఎగుమతిదారులపై తీవ్ర ప్రభావం పడనుంది. మెక్సికో నిర్ణయంపై భారత ప్రభుత్వం స్పందించింది.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం మెక్సికో నిర్ణయంపై భారత్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. 'భారత ఎగుమతిదారుల బాగుకోసం తగిన చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం మెక్సికో చర్చలు జరుపుతాం' అని ప్రభుత్వ ఉన్నతాధికారి అన్నట్లు



సమాచారం. ఆ అధికారి పీటీఐతో చెప్పిన వివరాల మేరకు.. బిల్లు పాస్ అవ్వ దానికి ముందు కూడా భారత్, మెక్సికోతో చర్చలు జరిపింది. ఇప్పుడు కూడా రెండు దేశాలకు లాభం చేకూరేలా సమస్య పరిష్కారం కోసం ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్.. మెక్సికో మిని స్ట్రీ ఆఫ్ ఎకానమీతో చర్చలు జరుపుతోంది. కామర్స్ సెక్రటరీ రాజేష్ అగర్వాల్.మెక్సికో వైస్ మినిస్టర్ ఆఫ్ ఎకానమీ లూయిస్ రొసెండోల మధ్య హై లెవెల్ మీటింగ్ జరిగింది. మరికొన్ని మీటింగ్స్ కూడా జరిగే అవకాశం ఉంది. కాగా, మెక్సికో తీసుకున్న 50 శాతం టారీఫ్‌ల నిర్ణయం 2026, జనవరి 1వ తేదీనుంచి అమల్లోకి రానున్నాయి. తమతో ట్రేడ్ డీల్స్ చేసుకోని దేశాలపై మెక్సికో 50 శాతం టారీఫ్‌లు విధించింది. ఇండియాతో పాటు సౌత్ కొరియా, చైనా, థాయ్‌లాండ్, ఇండోనేషియా దేశాలపై కూడా 50 శాతం టారీఫ్‌లు విధించింది. మరి, ఇండియా, మెక్సికోల మధ్య జరుగుతున్న చర్చలు ఎంత వరకు ఫలితాలను ఇస్తాయో వేచి చూడాలి. అమెరికా ఒత్తిడి కారణంగానే మెక్సికో, ఇండియాపై 50 శాతం టారీఫ్‌లు విధించినట్లు సమాచారం.

# దిల్లీలో వాయు కాలుష్యం- రాందేవ్ బాబా ఇస్తున్న సూచనలివే

**దిల్లీ :** దేశ రాజధాని నగరం దిల్లీలో వాయు కాలుష్యం మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో యోగా గురువు బాబా రామ్‌దేవ్ కీలక సూచనలు చేశారు. వాయుకాలుష్యం వల్ల కలిగే వ్యాధులను అధిగమించడానికి యోగా మంచి సాధనమని చెప్పారు. దుబారా ఖర్చులు చేయకుండా సామాన్యులు ఎలా కాలుష్యాన్ని ఎదుర్కోవచ్చో తెలిపారు. ఇప్పుడు ఈ వీడియో ఫుల్ వైరల్ అవుతోంది. ఇంతకీ ఆయన చెప్పిన పరిష్కారం ఏమిటంటేశనివారం ఓ టీవీ కార్యక్రమానికి హాజరైన బాబా రాందేవ్ యోగా గురించి చెప్పారు. ఈ యోగాతో ఎలాంటి వ్యాధులనైనా అధిగమించవచ్చని చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కాలుష్యం పెరగడం సహజమేనని పేర్కొన్నారు. అయితే చాలా మంది ఈ కాలుష్యం నుంచి తప్పించుకోవడానికి ఎయిర్? ప్యూరిఫైయర్?లను వాడుతుండడంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఎయిర్? ప్యూరిఫైయర్?లు విలాసం కోసం ధనవంతులు చేసే దుబారా ఖర్చు అని అన్నారు. సామాన్యులు ఇలా అనవసరపు ఖర్చులు చేయకుండా, ఇళ్లకు కర్టెన్లు వేసుకోవచ్చని సూచించారు. ప్రశాంతంగా ఇంట్లో కూర్చొని కపాలభాతి లాంటి ప్రాణాయామాలు చేస్తే ఎలాంటి ఆరోగ్య సమస్యలు దరిచేరవని రాందేవ్? బాబా అన్నారు. ఆయన సూచనలు ఇప్పుడు సోషల్? మీడియాలో వైరల్?గా మారాయి. అయితే నెటిజన్లు ఆయన సూచనలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం గమనార్హం. దిల్లీలో రీడింగ్ 497మరోవైపు చూస్తే దిల్లీలో గాలి నాణ్యత



రోజురోజు మరింత దారుణంగా పడిపోతోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం, దిల్లీ, ఎన్?సీఆర్?లో ఆదివారం ఉదయం సగటు వాయు నాణ్యత సూచిక 497కు పెరిగిపోయింది. ఇది కాలుష్యం తీవ్రస్థాయికి పెరిగిపోవడాన్ని సూచిస్తోంది. వాస్తవానికి దేశరాజధాని ప్రాంతంలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు. అయినప్పటికీ వాయు నాణ్యత ఇంత దారుణంగా పడిపోవడం దారుణం. ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలుదిల్లీలో కాలుష్యం తీవ్రమైన కేటగిరీలోకి చేరడంతో నగరవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం వల్ల శ్వాసకోశ తీసుకోవడంలో ఇబ్బందులు, కళ్లలో మంట, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరింతగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఆరోగ్యమైన జీవితాన్ని మంచి గాలి నాణ్యత, స్వచ్ఛమైన వాతావరణం కావాలి. ఇందుకోసం ఏక్యూఐ 100-120 మధ్య ఉండాలి. కానీ దిల్లీలో ఇది 300 కంటే ఎక్కువ ఉంది. దీని వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు" అని జలగావ్?కు చెందిన సురేశ్ అనే వ్యక్తి మీడియాకు చెప్పారు. "వాయు కాలుష్యం వల్ల నేను శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నాను. ప్రభుత్వం ఈ కాలుష్య నివారణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలి. దేశరాజధానిలో జీఆర్?ఏపీ 4ను అమలు చేయడం మంచి విషయం" అని ద్వారకకు చెందిన హర్ష్ వర్ధన్? అనే మరో వ్యక్తి అన్నారు.సీపీసీబీ ప్రకారం, 0 నుంచి 500 వరకు ఉండే ఏక్యూఐని 6 విభాగాలుగా విభజించారు. ప్రతి విభాగం కాలుష్య స్థాయిని, దాని వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను తెలియజేస్తుంది. ఏక్యూఐ వర్గీకరణ ప్రకారం, 0-50 వరకు ఏక్యూఐ రీడింగ్ ఉంటే అంది 'మంచి గాలి నాణ్యత'ను సూచిస్తుంది. ఈ రీడింగ్? 51-100 మధ్య ఉంటే 'సంతృప్తికరమైన స్థాయిలో గాలి నాణ్యత' ఉన్నట్లు లెక్క. 101-200 మధ్య ఉంటే గాలి నాణ్యత 'మోడరేట్?'గా, 201-300 మధ్యలో ఉంటే 'పూర్?', 301-400 మధ్యలో ఉంటే 'వెరీ పూర్?', 401-500 మధ్య ఏక్యూఐ రీడింగ్ ఉంటే 'సివియర్?' కండిషన్?లో ఉన్నట్లు అర్థం.

# దక్షిణాఫ్రికాలో కుప్పకూలిన అహోబిలం ఆలయం నలుగురు దర్మరణం

**దక్షిణాఫ్రికా :** దక్షిణాఫ్రికాలో కొత్తగా నిర్మిస్తున్న న్యూ అహోబిలం ఆలయం కుప్పకూలింది. ఆ దేశంలోని డర్బన్ నగరం సమీపంలోని ఓ పట్టణంలో నిర్మాణంలో నాలుగంతస్తుల న్యూ అహోబిలం ఆలయం శుక్రవారం కూలిపోయిందని అక్కడి అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం పాలయ్యారు.మృతుల్లో భారత సంతతికి చెందిన 52 ఏళ్ల వ్యక్తి



కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు, పలువురు ఆలయ అధికారులు విధుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతికూల వాతావరణం కారణంగా ఆటంకాలు ఎదురవుతుండటంతో శనివారం సహాయక చర్యలు నిలిపివేశారు. వాతావరణం అనుకూలిస్తే రెస్క్యూ ఆపరేషన్‌ను పునరుద్ధరించనున్నారు. అయితే శిథిలాల కింద ఎంత మంది చిక్కుకున్నారనే విషయంపై ఇంకా స్పష్టతలేదన్నారు.టన్నులకొద్దీ శిథిలాలు ఉండటంతో వాటిని తొలగించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని అధికారులు తెలిపారు. ప్రమాదంలో మరణించిన భారత సంతతి వ్యక్తిని ఆలయ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, నిర్మాణ ప్రాజెక్టు మేనేజర్ విక్కీ జైరాజ్ పాండేగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. దాదాపు రెండేళ్లుగా ఆయన ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు

# మెస్సీ ఈవెంట్ గందరగోళం- ఎంక్వైరీ కమిటీతో గవర్నర్ భేటీ- స్టేడియంలో తనిఖీలు

**కోల్‌కతా :** బంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ ఆదివారం కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో స్వయంగా ఆన్-గ్రౌండ్ ఇన్‌స్పెక్షన్ చేశారు. అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ కార్యక్రమం లో గందరగోళం ఏర్పడిన నేపథ్యంలో, ఆ రాష్ట్ర గవర్నర్ నేరుగా స్టేడియంకు వెళ్లడం గమనార్హం. ఆయన వెంట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్?, సీనియర్ పోలీసులు అధికారులు కూడా ఉన్నారు. గవర్నర్ తన సమీక్షలో భాగంగా స్టేడియంలోని వివిధ భాగాలను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారుగ వర్నర్‌కు నో ఎంట్రీ!శనివారం సాల్ లేక్ స్టేడియంలో మెస్సీ కార్యక్రమం నిర్వహించారు. అయితే మెస్సీ చాలా కొద్ది సేపే ఉండడం, ఆయన చుట్టూ అధికారులు, పోలీసులు ఉండడంతో అభిమానులు ఆయనను చూడలేకపోయారు. దీనితో పెద్ద గందరగోళం ఏర్పడింది. సుదూర ప్రాంతాల నుంచి మెస్సీని



చూడడానికి వచ్చిన అభిమానులు ఆగ్రహానికి గురై, స్టేడియంలోకి వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ ఛైర్లు, వస్తువులు విసిరడంతో మరింత గందరగోళం జరిగింది. ఈ నేపథ్యంలో గవర్నర్ సీవీ ఆనంద బోస్ స్టేడియం దగ్గరకు వెళ్లారు. కానీ లోపలకు వెళ్లలేకపోయారు. ఎందుకంటే ఆయన వెళ్లేసరికే స్టేడియంలోని గేట్లు అన్నీ మూసివేసి ఉన్నాయి. అంతేకాదు స్టేడియంలోని లైట్లు కూడా పూర్తిగా ఆపేశారు. దీనిపై గవర్నర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను లోనికి రాకుండా అడ్డుకోవడానికే ఇలా చేశారని ఆరోపించారు. దీనిపై కచ్చితంగా వివరణ ఇవ్వాలని అన్నారు. అంతకు ముందు సాల్ట్?లేక్ స్టేడియంలో జరిగిన ఘటనను "కోల్‌కతా క్రీడాభిమానులకు ఒక చీకటి రోజు" అని గవర్నర్ వ్యాఖ్యానించారు. అంతేకాదు ఈ గందరగోళానికి కారణమైన ఈవెంట్ నిర్వాహకులను అరెస్టు చేయాలని గవర్నర్?, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. అంతేకాదు ప్రజలను, ముఖ్యమంత్రిని, చివరకు ప్రభుత్వాన్ని నిరాశపరిచిన పోలీసులను కూడా ఆయన దుయ్యబట్టారు.


# ఢిల్లీని పెళ్లిపిల్లను చేస్తాం

**పాకిస్థాన్ :** ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. ఢిల్లీని పెళ్లిపిల్లను చేస్తామని అన్నాడు. ఢిల్లీని ఆక్రమిస్తాం అనే అర్థం వచ్చేలా ఈ వ్యాఖ్య చేశాడు. అదేవిధంగా భారత వైమానిక దళంపై కూడా ఆ ఉగ్రవాది నోరుపారేసుకున్నాడు. లష్కరే వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌కు అబ్దుల్ రవూఫ్ అత్యంత సన్నిహితుడు.




పాకిస్థాన్ ఆర్మీ అతడిని గతంలో సాధారణ పౌరుడిగా, అమాయకుడిగా పేర్కొన్నది. అయితే ఇప్పుడు భారత్‌పై దాడులకు బహిరంగంగా పిలుపునిస్తూ చేసిన వ్యాఖ్యల్లో అతడిలోని ఉగ్ర భావజాలం స్పష్టమవుతున్నది. తాజాగా అతడు మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో పోరాటం సమసిపోయిందనే వాదనలను కొట్టిపారేశాడు.

# హీరో కాదు, 'బహుముఖ' నటుడు



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన పంథాలో దూసుకుపోతున్న నటుడు, నిర్మాత రానా దగ్గుబాటి. భారీ శరీరం, బేస్ వాయిస్‌తో మొదట్లో కేవలం యాక్షన్ హీరోగానే కనిపించినా, ఆ తర్వాత ఆయన ఎంచుకున్న పాత్రల్లోని వైవిధ్యం ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. కేవలం నటనకే పరిమితం కాకుండా, ప్రొడక్షన్, వి.ఎఫ్.ఎక్స్ (), బిజినెస్ వంటి విభాగాల్లోనూ రానా తనదైన ముద్ర వేశారు. నేడు (డిసెంబర్ 14) రానా దగ్గుబాటి గారి పుట్టినరోజు సందర్భంగా, ఆయన బహుముఖ సినీ ప్రస్థానం గురించి తెలుసుకుందాం.హీరోగా మొదలై.రానా కెరీర్ కేవలం హీరో పాత్రలకే పరిమితం కాలేదు. ఆయన చేసిన ముఖ్యమైన ప్రయోగాలు ఎన్నో. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన 'లీడర్' (2010) సినిమాతో రానా హీరోగా తెలుగు తెరకు పరిచయమయ్యారు. హిందీలో చేసిన 'దమ్ మారో దమ్' (2011) సినిమాతో రానా బాలీవుడ్ ప్రేక్షకులకు చేరువయ్యారు. 'కృష్ణం వందే జగద్గురుమ్' (2012) సినిమా కమర్షియల్‌గా విజయం సాధించకపోయినా, రానాలోని నటుడిని కొత్త కోణంలో చూపించింది. దర్శకధీరుడు రాజమౌళి రూపొందించిన 'బాహుబలి' సిరీస్?లో 'భల్లాలదేవ' పాత్రతో రానా దేశవ్యాప్తంగా విలన్‌గా చరిత్ర సృష్టించారు. అద్భుతమైన అభినయం, పాత్ర పట్ల ఆయన చూపిన నిబద్ధత అందరి ప్రశంసలు అందుకుంప్రయోగాలే బలం.'బాహుబలి' తర్వాత రానా కేవలం భారీ బడ్జెట్ సినిమాలకే అతుక్కుపోకుండా, ప్రయోగాత్మక చిత్రాలను ఎంచుకున్నారు.'ఘాజీ' (2017).. నేవీ ఆఫీసర్‌గా నటించిన ఈ అండర్ వాటర్ యుద్ధ నేపథ్య సినిమా నటుడిగా రానాకు దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చిపెట్టింది. పూర్తి రాజకీయ నేపథ్యంలో రూపొందిన కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'నేనే రాజు నేనే మంత్రి' (2017) రానాలోని మాస్ యాంగిల్‌ను బయటకు తీసుకొచ్చింది. 'అరణ్య' (2021)లో పర్యావరణ పరిరక్షకుడిగా, ఏనుగుల కోసం పోరాడే వ్యక్తిగా రానా నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 'విరాటపర్వం' (2022) సినిమాలో నక్సలైట్ పాత్రలో సున్నితమైన కోణాన్ని చూపించి, నటుడిగా పరిణతిని నిరూపించుకున్నారు. రానా తన కెరీర్‌లో తెలుగుతో పాటు హిందీ, తమిళ సినిమాల్లో నటించి, పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు.నిర్మాతగా, వ్యాపారవేత్తగా.దగ్గుబాటి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన రానా కేవలం నటనకే పరిమితం కాలేదు. కుటుంబ నిర్మాణ సంస్థ సురేశ్ ప్రొడక్షన్స్ లో కీలక పాత్ర పోషిస్తూనే, తన సొంత నిర్మాణ సంస్థలను కూడా ప్రారంభించారు. వి.ఎఫ్.ఎక్స్ , మీడియాలోనూ రానా రాణిస్తున్నారు. అంతేకాదు, విజువల్ ఎఫెక్ట్స్ పట్ల రానాకు మంచి పరిజ్ఞానం ఉంది. డిజిటల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల్లో కొత్త టెక్నాలజీలను ప్రవేశపెట్టడంలోనూ రానా ముందుంటారు. సినిమాను కేవలం వినోదంగా కాకుండా, ఒక వ్యాపారంగా, టెక్నాలజీతో ముడిపడిన పరిశ్రమగా చూసే రానా దృష్టి ఎందరికో ఆదర్శం.'భల్లాలదేవ' వంటి పవర్ ఫుల్ పాత్ర అయినా, సున్నితమైన 'అరణ్య' పాత్ర అయినా.. రానా ప్రతి పాత్రకు వంద శాతం న్యాయం చేస్తారు. పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మల్టీ స్టార్ రానా దగ్గుబాటికి జన్మదిన శుభాకాంక్షలు!

# అందంగా లేదని తిట్టారు ఇప్పుడు గుండెల్లో గుడి కట్టారు



సాధారణంగా, నటులు, నటీమణులు సినిమాల్లో వివిధ భాషలలో నటిస్తారు . నటులు ఇతర భాషల దర్శకులతో కూడా సినిమాల్లో పనిచేస్తున్నారు. చాలా మంది నటులు తమ తండ్రి లేదా బంధువుల ప్రభావంతో హీరోగా లేదా హీరోయిన్‌గా సినిమాల్లోకి అడుగుపెట్టారు.. సినిమాల్లో నటిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం ఓ హీరోయిన్ చిన్ననాటి ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన పేర్కొన్న అమ్మాయి ఎవరో మీకు తెలుసా? ఆమె ఒక ప్రముఖ తమిళ నటుడు పెద్ద కుమార్తె. ఆమె తన తండ్రి ద్వారా సినిమాకి పరిచయం అయ్యింది . తర్వాత స్టార్డమ్ అందుకుంది.ఆమె తన తండ్రి సినిమాలో బాలనటిగా కూడా నటించింది. హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా పరిచయమైన ఆమె తరువాత తెలుగు, తమిళం, హిందీ భాషలలో నటించింది. తమిళ సినిమా కంటే తెలుగులో ఎక్కువ మంది అభిమానులు ఉన్నారు. ఆ చిన్న అమ్మాయి మరెవరో కాదు, ప్రపంచ హీరో కమల్ హాసన్ కుమార్తె శ్రుతి హాసన్.2000 సంవత్సరంలో విడుదలైన 'హే రామ్' చిత్రం ద్వారా నటి శ్రుతి హాసన్ బాలనటిగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో ఆమె తన తండ్రి కమల్ హాసన్ తో కలిసి నటించింది. ఆమె తొలి చిత్రం 'సరోజ', కానీ కొన్ని కారణాల వల్ల ఆమె ఆ చిత్రం నుండి తప్పుకుంది. ఆ తర్వాత 2008లో విడుదలైన 'లక్' అనే హిందీ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించింది. ఈ చిత్రం తర్వాత ఆమెకు అనేక చిత్రాల్లో నటించే అవకాశం లభించింది. హిందీ తర్వాత, ఆమె తెలుగులో కూడా క్రేజ్ సొంతం చేసుకుంది.తెలుగు, హిందీ, తమిళం భాషలలో అలరించిన ఆమె.. మంచి సింగర్ కూడా. ఇప్పుడు సినిమాలు తగ్గించిన శ్రుతిహాసన్.. చివరిగా తమిళ చిత్రం కూలీలో రజనీకాంత్ కుమార్తె పాత్రను పోషించింది. తెలుగులో ప్రభాస్ నటిస్తున్న సలార్ 2లో కూడా ఆమె హీరోయిన్‌గా నటించనుంది.

# సుమన్ శెట్టి ప్రభంజనం బిగ్‌బాస్ హిస్టరీలోనే హయ్యెస్ట్ రెమ్యూనరేషన్



బిగ్ బాస్ సీజన్ 9..చివరి దశకు చేరుకుంది. వచ్చే వారం గ్రాండ్ ఫినాలే జరగనుంది. హౌస్ లో ఆరుగురు కంటెస్టెంట్స్ ఉండడంతో ఈ వారం డబుల్ ఎలిమినేషన్ ఉండనున్నట్లు అనౌన్స్ చేశారు హోస్ట్ నాగ్. దీంతో శనివారం సుమన్ శెట్టి ఎలిమినేటర్ అయ్యాడు. అయితే ఈసారి హౌస్ లో ఎలాంటి నెగిటివిటీ లేకుండా.. ఎవరితో ఒక మాట పడకుండా దాదాపు 14 వారాలు హౌస్ లో ఉన్నాడు సుమన్ శెట్టి. శనివారం నాటి ఎపిసోడ్ లో సుమన్ శెట్టి ఎలిమినేషన్ తర్వాత భరణి ఎమోషనల్ అయ్యాడు. బయటకు రాగానే మనిద్దరం కలిసి వర్క్ చేస్తున్నాం కలిసి షూటింగ్ చేస్తున్నాం అంటూ భావోద్వాగానికి గురయ్యాడు భరణి. ఆ తర్వాత సుమన్ శెట్టి ప్రభంజనం అంటూ భారీ ఎలివేషన్ ఇచ్చాడు ఇమ్మాన్యుయేల్.చివరకు అధ్యక్షా వెళ్లొస్తా అంటూ తన పాపులర్ డైలాగ్ చెప్పి బయటకు వచ్చేశాడు. వెళ్తూ వెళ్తూ మా భరణి అన్నను జాగ్రత్తగా చూసుకోండి అంటూ హౌస్మేట్స్ కు రిక్వెస్ట్ చేశారు. అనంతరం స్టేజ్ మీదకు వెళ్లిన తర్వాత.. ఫైనల్ వీక్ ముందు ఎలిమినేటర్ అయ్యావ్ కదా.. ఎలా ఉంది నాగ్ అడగ్గా.. హ్యాపీగానే ఉంది సార్.. ఒక్కవారం ఉంటే టాప్ 5కి వెళ్లేవాడ్ని అని అన్నాడు. ఆ త్రవాత సుమన్ శెట్టి ప్రభంజనం.. జర్నీ వీడియో చూద్దాం అంటూ ఎలివేషన్ ఇచ్చారు నాగ్. ఆ తర్వాత హౌస్ లోకి రావడం నుంచి చివరి వారం వరకు సుమన్ శెట్టి ఆట, తీరు ప్రవర్తన.. ఎమోషన్స్ చూపించారు. అనంతరం నాగ్ సైతం సుమన్ శెట్టి బ్యూటిపుల్ జర్నీ అంటూ ప్రశంసించారు. ఇక హౌస్ లో బొగ్గు ఎవరు.. ? బంగారం ఎవరు ? అని నాగ్ అడగ్గా.. బొగ్గు ఎవరు లేరని.. అందరూ బంగారాలనే అని మరోసారి తన మంచితనం బయటపెట్టాడు.ఇదెలా ఉంటే.. బిగ్ బాస్ చరిత్రలోనే అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న సెలబ్రెటీ లిస్ట్ లో చేరిపోయారు సుమన్ శెట్టి. ఆయనకు రోజుకు రూ.45 వేల రెమ్యునరేషన్.. అంటే 14 వారాలకు గానూ 44 లక్షలు అందుకున్నట్లు సమాచారం. అదే నిజమైతే.. ఇప్పటివరకు బిగ్ బాస్ చరిత్రలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న సెకండ్ సెలబ్రెటీ సుమన్ శెట్టి. ఇక ఆదివారం ఎలిసోడ్ లో భరణి ఎలిమినేటర్ అయ్యాడని టాక్.ఇదెలా ఉంటే.. బిగ్ బాస్ చరిత్రలోనే అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న సెలబ్రెటీ లిస్ట్ లో చేరిపోయారు సుమన్ శెట్టి. ఆయనకు రోజుకు రూ.45 వేల రెమ్యునరేషన్.. అంటే 14 వారాలకు గానూ 44 లక్షలు అందుకున్నట్లు సమాచారం. అదే నిజమైతే.. ఇప్పటివరకు బిగ్ చరిత్రలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న సెకండ్ సెలబ్రెటీ సుమన్ శెట్టి. ఇక ఆదివారం ఎలిసోడ్ లో భరణి ఎలిమినేటర్ అయ్యాడని టాక్.

# యూట్యూబ్‌ను షేక్ చేస్తోన్న దేఖ్ లేంగే సాలా సాంగ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే సర్ ప్రైజ్ వచ్చేసింది. ఇటీవలే ఓజీ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న పవన్.. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన దేఖ్ లేంగే సాలా సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేస్తుంది. చాలా కాలం తర్వాత డ్యాన్స్ అదరగొట్టేశారు పవన్. డైరెక్టర్ హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో పవన్ జోడీగా శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా నటిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో వస్తున్న ఈ సినిమాపై మంచి హైప్ నెలకొంది.ఈ సినిమా కోసం పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా శనివారం సాయంత్రం ఈ సినిమా నుంచి దేఖ్ లేంగే సాలా అనే పాటను రిలీజ్ చేసింది చిత్రయూనిట్. దేవి శ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ సాంగ్ నెక్స్ లెవల్లో ఉంది. అలాగే ఎంతో ఎనర్జిటిక్ గా ఉన్న ఈ పాటను సింగర్ విశాల్ దడ్లాని పాడగా.. భాస్కరభట్ల రాశారు.ఇందులో పవన్ కళ్యాణ్ డ్యాన్స్ స్టెప్పుల గురించి చెప్పక్కర్లేదు. చాలా కాలం తర్వాత వింటేజ్ పవన్ ను గుర్తుచేశారు. చిన్న చిన్న స్టెప్స్ అయినా.. ఎప్పటిలాగే తన స్వాగ్ తో అదరగొట్టేశారు. పవన్ పక్కన శ్రీలీల తన డ్యాన్స్ తో మ్యాజిక్ చేసింది. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేస్తుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ పాటకు 16%ఎ% వ్యూస్ వచ్చాయి. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.

# సింపుల్ లుక్‌లో అందంగా శ్రీముఖి



అందాల ముద్దుగుమ్మ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తాజాగా ట్రెండీ లుక్‌లో సిపుల్‌గా దర్శనం ఇచ్చి, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ బ్యూటీ తాజాగా తన క్యూట్ ఫొటోస్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ 1993 మే 10 తెలంగాణలోని నిజమాబాద్ జిల్లాలో జన్మించింది. ఈ బ్యూటీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ 1993 మే 10 తెలంగాణలోని నిజమాబాద్ జిల్లాలో జన్మించింది. ఈ బ్యూటీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.ఇక ఈ అమ్మడుకు సినిమాలు అంటే అమితమైన ఇష్టం. దీంతో పటాస్ కామెడీ షోతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చీ, తన మాటతీరు, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తర్వాత సూపర్ సింగర్ 9లో యాంకరింగ్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఇక ఈ అమ్మడుకు సినిమాలు అంటే అమితమైన ఇష్టం. దీంతో పటాస్ కామెడీ షోతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చీ, తన మాటతీరు, అందంతో ప్రతి దీంతో పటాస్ కామెడఒక్కరినీ ఆకట్టుకుంది. తర్వాత సూపర్ సింగర్ 9లో యాంకరింగ్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.యాంకరింగ్ లోనే కాకుండా పలు సినిమాల్లో నటిస్తూ నటిగా మంచి ఫేమ్ సంపాదించుకుంది. మొదట త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జులాయి సినిమాలో అల్లు అర్జున్ సోదరి రాజీ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిచింది ఈ ముద్దుగుమ్మ.యాంకరింగ్ లోనే కాకుండా పలు సినిమాల్లో నటిస్తూ నటిగా మంచి ఫేమ్ సంపాదించుకుంది. మొదట త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జులాయి సినిమాలో అల్లు అర్జున్ సోదరి రాజీ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిచింది ఈ ముద్దుగుమ్మ.ముఖ్యంగా ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత చాలా సినిమాల్లో నటించి తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇలా ఓ వైపు సినిమాలు, మరో వైపు షోలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ముఖ్యంగా ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత చాలా సినిమాల్లో నటించి తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇలా ఓ వైపు సినిమాలు, మరో వైపు షోలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ఇక ఇటీవల బిగ్ బాస్ అగ్ని పరీక్షలో యాంకరింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా ట్రెండీ డ్రెస్‌లో తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఇటీవల బిగ్ బాస్ అగ్ని పరీక్షలో యాంకరింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా ట్రెండీ డ్రెస్‌లో తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# ఎమోషనల్ వీడియో షేర్ చేసిన కీర్తి సురేష్



సాధారణంగా స్టార్ హీరోయిన్‌ల పెళ్లి గురించి ఎన్నో వార్తలు వస్తుంటాయి.. అందులో కొన్ని నిజం కాగా, మరికొన్ని పుకార్లుగా మిగిలిపోతుంటాయి. 'మహానటి'గా సినీ ప్రేక్షకుల హృదయాలను దోచేసిన హీరోయిన్? కీర్తి సురేష్ విషయంలో కూడా గతంలో ఎన్నో పెళ్లి వార్తలు వచ్చాయి. కానీ, గత ఏడాది ఆమె తన చిన్ననాటి స్నేహితుడు ఆంథోనీని ప్రేమించి పెళ్లి చేసుకుంది. చాలా ఏళ్ల పాటు ఈ విషయంపై సస్పెన్స్ మెయింటైన్ చేసిన కీర్తి, చివరికి తన అభిమానులకు ఊహించని శుభవార్త అందించింది.పెళ్లి జ్ఞాపకాలు, చిలిపి పనుల వీడియో వైరల్!తాజాగా, ఈ జంట తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ తన అభిమానులతో ఒక ప్రత్యేకమైన వీడియోను పంచుకుంది. తొలి వివాహ వార్షికోత్సవం సందర్భంగా కీర్తి సురేష్ విడుదల చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో కీర్తి సురేష్ తన పెళ్లి నాటి మధుర జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంది.పెళ్లి వేడుకకు సంబచిన అందమైన, అరుదైన ఫొటోలను, వీడియో క్లిప్పింగ్‌లను ఇందులో పొందుపరిచింది. తన భర్త ఆంథోనీతో గడిపిన కొన్ని చిలిపి పనులను, సరదా క్షణాలను కూడా ఆమె ఈ వీడియో ద్వారా గుర్తు చేసుకుంది. వీరిద్దరి మధ్య ఉన్న బలమైన ప్రేమ బంధాన్ని, చనువును ఈ వీడియో స్పష్టంగా చూపించింది.ఈ స్పెషల్ వీడియో చూసిన కీర్తి సురేష్ అభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ఆమెకు, ఆంథోనీకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వెండితెరపై ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించిన కీర్తి సురేష్, నిజ జీవితంలో తన ప్రేమను, అనుబంధాన్ని ఇంత అందంగా పంచుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది. సినీ కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితంలోనూ కీర్తి సంతోషంగా ఉండాలని ఆమె ఫ్యాన్స్ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ప్రస్తుతం కీర్తి దక్షిణాదితోపాటు బాలీవుడ్?లోనూ రాణిస్తోంది. ఇటీవలే 'రివాల్వర్? రీటా' సినిమాతో ప్రేక్షకులను పలకరించింది.